అలాంటి వాళ్లను కాల్చి చంపాలి.. ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

నిప్పులాంటి నిజాల ప్రతిబింబం

నిలువుటద్దం

విలేకరులు కావలెను...

సంచలన దినపత్రిక నిలువుటద్దం కు – తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాల వారీగా, మండలాల వారీగా పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9059548848

హైదరాబాద్. ఎడిటర్:- వై. రమ నాగరాజు సంపుటి:-32 సంచిక:-232 శుక్రవారం 16-10-2026

ఐటీ అండ.. ఫార్మా దెబ్బ.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

- లాభాల స్వీకరణతో నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు
- సెన్సెక్స్ 252 పాయింట్లు, నిఫ్టీ 99 పాయింట్లు నష్టం
- ఫార్మా, హెల్త్‌కేర్ షేర్ల అమ్మకాల ఒత్తిడితో సూచీలు పతనం
- మార్కెట్లకు అండగా నిలిచిన ఐటీ షేర్లు

నేడు దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. ఫార్మా, హెల్త్‌కేర్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను కిందకు లాగగా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) షేర్లలో కొనుగోళ్ల మద్దతు నష్టాలను కొంతమేర పరిమితం చేసింది. వరుస లాభాల తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు - మిగతా 2 లో

ఎన్నికల ముందు ఇరాన్‌పై దాడి?.. ట్రంప్, నెతన్యాహు మధ్య రహస్య చర్చలు!

- ఎన్నికల ముందు ఇరాన్‌పై సైనిక చర్యకు ట్రంప్, నెతన్యాహు చర్చలు
- ఇరాన్ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తోందని నెతన్యాహు ఆందోళన
- ముందుకెళ్లండి అని చెప్పి.. సలహాదారులతో మాట్లాడి వెనక్కి తగ్గిన ట్రంప్
- సైనిక చర్యకు అమెరికా రక్షణ మంత్రి మొగ్గు, ఇతర సలహాదారుల వ్యతిరేకత
- ఇరు దేశాల సైనిక బలగాలు అప్రమత్తం, పూర్తిస్థాయిలో సన్నాహాలు

అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసే కీలక పరిణామం ఒకటి తెరపైకి వచ్చింది. అమెరికా, ఇజ్రాయెల్ దేశాల్లో - మిగతా 2 లో

తెలంగాణను గ్లోబల్ పెట్టుబడులకు

కేంద్రంగా తీర్చిదిద్దుతాం

- 2047 నాటికి రూ. కాదు.. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యం
- మహిళలు, యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సాహం
- పెట్టుబడిదారులకు పూర్తి సహకారం.. అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ఎజెండా
- తెలంగాణను గ్లోబల్ పెట్టుబడులకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతాం: సీఎం రేవంత్ రెడ్డి
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ । దేశ జీడీపీలో రాష్ట్ర వాటా 10 శాతానికి పెంపే లక్ష్యం

హైదరాబాద్:లి తెలంగాణను ప్రపంచ స్థాయి పెట్టుబడులకు గమ్యస్థానంగా

తెలంగాణలో మరో 22 పబ్లిక్ స్కూళ్లకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

తెలంగాణ : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. మరో 22 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ (టీజీపీఎస్) ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసింది. ఈ స్కూళ్లను మోడల్ విద్యాసంస్థలుగా తీర్చిదిద్ది, సమగ్ర మౌలిక వసతులు కల్పించేందుకు రూ.220.70 కోట్ల నిధులను కేటాయించింది. ఈ మేరకు జీవో 187, 188ను విద్యాశాఖ సెక్రెటరీ యోగితారాణా రిలీజ్ చేశారు. ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఆధునిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. - మిగతా 2 లో

రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

- కమిషన్ల కోసమే సింగరేణిని దోచుకుంటున్నారు
- వాటాలు తేలకపోవడం వల్లే నైని టెండర్లు రద్దు చేశారని విమర్శ
- సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరుతో రూ.10,000 కోట్ల కుంభకోణం జరిగిందన్న కేటీఆర్
- సింగరేణి అక్రమాలపై ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశామని వెల్లడి

జర్నలిస్టుల నిర్బంధంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మీడియా సంఘం

- ఢిల్లీలో పోలీసుల చర్యలను సవాల్ చేస్తూ చీజేపీ× పిటిషన్
- జర్నలిస్టుల రాజ్యాంగ హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపణ
- గుర్తింపు కార్డు చూపించినా అదుపులోకి తీసుకున్నారని పిటిషన్‌లో ప్రస్తావన
- రెండు రోజుల్లో 35 మంది జర్నలిస్టుల నిర్బంధం.. ఖూజీ నివేదిక ప్రస్తావన
- నిరసనల సమయంలో వార్తా సేకరణకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి

జర్నలిస్టుల నిర్బంధంపై సుప్రీంకోర్టును - మిగతా 2 లో

సర్ పై సుప్రీంకోర్టులో ఒవైసీ పిటిషన్

- ఎన్నికల సంఘంపై సుప్రీంకోర్టుకు వెళ్లిన అసదుద్దీన్ ఒవైసీ
- నిబంధనలు పాటించకుండా ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపణ
- ఈ ప్రక్రియపై స్టే విధించాలని కోర్టుకు విజ్ఞప్తి

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ - మిగతా 2 లో

కరెంట్ కోతలపై రేవంత్ రెడ్డి ఉగ్రరూపం

- అధికారులకు తీవ్ర హెచ్చరిక
- పదేపదే చెప్పినా పరిస్థితి మారలేదని అధికారులపై అసహనం
- నిర్లక్ష్యం చేస్తే స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జెన్కో సీఎండీని సస్పెండ్ చేస్తానని హెచ్చరిక
- రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై యూకే మేయర్ల బృందంతో సీఎం చర్చలు
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ఆహ్వానం

తెలంగాణలో తరచూ తలెత్తుతున్న విద్యుత్ అంతరాయాలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల పనితీరుపై ఆయన

షార్జాలో భారతీయుడికి జాక్‌పాట్ లాటరీలో రూ. 13 కోట్లు!

- షార్జాలో నివసిస్తున్న భారతీయుడికి బంపర్ లాటరీ
- యూఏఈ లాటరీలో రూ. 13 కోట్ల రెండో బహుమతి గెలుపు
- ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన టికెట్‌తో మారిన కిషోర్ అదృష్టం
- మొదట వార్త చూసి నమ్మలేకపోయానన్న విజేత
- ఈ డ్రాలో మొదటి బహుమతి ఎవరికీ దక్కలేదు - మిగతా 2 లో

జగన్ అక్రమాస్తుల కేసులపై కీలక పరిణామం

- జగన్ ఈడీ కేసులపైనా ఇక రోజువారీ విచారణ
- విచారణ వేగవంతం చేయాలని సీబీఐ కోర్టు నిర్ణయం
- జగన్‌తో పాటు 70 మంది నిందితుల వ్యక్తిగత విచారణ
- పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 9 ఈడీ ఛార్జిషీట్లు - మిగతా 2 లో

తీహార్ జైలుకు వెళ్లిన సీజేపీ నేతలకు బాసటగా రాహుల్ గాంధీ

- జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన సీజేపీ నేతలకు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ
- అరెస్టులను తీవ్రంగా ఖండించిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- త్రివర్ణ పతాకాన్ని ఎగరేయడం నేరం కాదని వ్యాఖ్య

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపినందుకు అరెస్టయిన కాక్‌రోచ్ జనతా పార్టీ (జజీూ) నేతలకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మద్దతుగా నిలిచారు. శాంతియుతంగా నిరసన తెలుపుతూ జాతీయ జెండాను ఎగురవేయడం నేరం కాదని, ఇందుకోసం యువతను జైల్లో పెట్టడం పిరికిపంద చర్య అని ఆయన తీవ్రంగా విమర్శించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ... నిరసన ప్రదేశం కాదని ఇటీవల ప్రకటించిన జంతర్ మంతర్‌లోకి ప్రవేశించారనే ఆరోపణలపై సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉదయం వారిని కోర్టులో హాజరుపరచగా... న్యాయస్థానం వారికి ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. గతంలో ఒకసారి

నిష్పలాంటి నిజాల ప్రతిబింబం
నిలువుటద్దం
శుక్రవారం 16-10-2026

ఐటీ అండ.. ఫార్మా దెబ్బ.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

మొదటిపేజీ తరువాయి – మొగ్గు చూపడంతో మార్కెట్లు ఒడుదొడుకులకు లోనయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 251.89 పాయింట్లు (0.34%) నష్టపోయి 72,781.89 వద్ద స్థిరపడింది. అదేవిధంగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 99.25 పాయింట్లు (0.44%) క్షీణించి 22,622.70 వద్ద ముగిసింది. నిఫ్టీ కీలకమైన 22,650 స్థాయికి దిగువన ముగియడం గమనార్హం. సెన్సెక్స్ 30 షేర్లలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టీసీఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ వంటివి ప్రధానంగా లాభపడ్డాయి. మరోవైపు, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోయి సూచీపై ఒత్తిడి పెంచాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, బజాజ్ ఫైనాన్స్ టాప్ లూజర్లుగా నిలిచాయి. రంగాల వారీగా చూస్తే.. నిఫ్టీ ఫార్మా, నిఫ్టీ హెల్త్‌కేర్ సూచీలు అత్యధికంగా నష్టపోయాయి. అయితే, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ లాభాలతో ముగిసి మార్కెట్లకు కొంత అండగా నిలిచింది. ప్రధాన సూచీలతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా బలహీనపడ్డాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.08%, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.32% మేర నష్టపోయాయి.

జర్నలిస్టుల నిర్బంధంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మీడియా సంఘం

మొదటిపేజీ తరువాయి – ఆశ్రయించిన మీడియా సంఘం! ఢిల్లీలో జర్నలిస్టులపై పోలీసుల చర్యలను సవాల్ చేస్తూ పిటిషన్ ఢిల్లీలో నిరసన కార్యక్రమాలను కవర్ చేస్తున్న జర్నలిస్టులను నిర్బంధించడం, భౌతికంగా బలవంతంగా అదుపులోకి తీసుకోవడం, అక్కడి నుంచి బలవంతంగా తరలించడం వంటి చర్యలు రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనకు దారితీస్తున్నాయని ఆరోపిస్తూ నెట్‌వర్క్ ఆఫ్ విమెన్ ఇన్ మీడియా, ఇండియా (చీఔవీ×) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద పిటిషన్ దాఖలు చేసింది. జర్నలిస్టులపై పోలీసుల చర్యలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19(1)(ఝ), 19(1)(౧), 21లను ఉల్లంఘిస్తున్నాయని పిటిషన్‌లో పేర్కొంది. స్వతంత్రంగా వార్తలు సేకరించే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరింది. సీనియర్ జర్నలిస్టు పరంజోయ్ గుహా ఠాకుర్తా అక్టోబర్ 10న తన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (౯×దీ) గుర్తింపు కార్డును చూపించినప్పటికీ పోలీసులు తనను అదుపులోకి తీసుకున్నారని పిటిషన్‌లో ప్రస్తావించారు. తన నిర్బంధానికి గల కారణాలు తెలియజేయలేదని, సంబంధిత పత్రాలు కూడా అందించలేదని ఆయన పేర్కొన్నట్లు వివరించారు. మరోవైపు, ఢిల్లీలో రెండు రోజుల వ్యవధిలో కనీసం 35 మంది జర్నలిస్టులను నిర్బంధించినట్లు కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (జ్రూజీ) నివేదికను కూడా పిటిషన్‌లో ప్రస్తావించారు. నిరసనల సమయంలో వార్తా సేకరణ చేసే జర్నలిస్టుల హక్కులను పరిరక్షించేందుకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని మీడియా సంఘం కోరింది.

రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

మొదటిపేజీ తరువాయి – రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం సింగరేణి సంస్థను పంచుకొని దోచుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు (కేటీఆర్) ఆరోపించారు. సింగరేణిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం శ్రద్ధ లేదని, ఆయన పాలనలో సంస్థ భ్రష్టుపట్టిపోతోందని విమర్శించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో అక్టోబర్ 14న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సింగరేణి కార్మిక గర్జన' సభలో ఆయన ప్రసంగించారు. కమిషన్ల లెక్కలు తేలకపోవడం వల్లే నైని టెండర్లను ప్రభుత్వం రద్దు చేసిందని కేటీఆర్ ఆరోపించారు. నైని కుంభకోణాన్ని ఆపి రూ.30,000 కోట్లు ఆదా చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పడాన్ని ప్రస్తావిస్తూ.. ప్రభుత్వ పెద్దల మధ్య వాటాలు తేలనప్పుడే ఇలాంటి కుంభకోణాలు బయటకు వస్తాయని ఎద్దేవా చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' అనే కొత్త నిబంధన పేరుతో సింగరేణిలో సుమారు రూ.10,000 కోట్ల భారీ కుంభకోణం జరుగుతోందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. దీనితో పాటు సోలార్, జిలెటిన్ స్టిక్స్ కొనుగోళ్లు, మరో నాలుగైదు అంశాల్లోనూ పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని దుయ్యబట్టారు. సింగరేణి కార్మికుల జీవితాలను నాశనం చేస్తున్న ఈ అక్రమాలపై ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశామని కేటీఆర్ వెల్లడించారు. ఇప్పటికే సింగరేణిలో జరుగుతున్న దోపిడీపై చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి సైతం ముఖ్యమంత్రికి లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అధికార పార్టీ నేతలు ఒకరినొకరు కాపాడుకుంటూ, కమిషన్ల కోసం సింగరేణిని కొల్లగొడుతున్నారని ఆయన మండిపడ్డారు. సింగరేణిలో జరుగుతున్న అవకతవకలపై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

సర్ పై సుప్రీంకోర్టులో ఒవైసీ పిటిషన్

మొదటిపేజీ తరువాయి – సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (౯×=) ప్రక్రియను ఆయన తన పిటిషన్‌లో సవాల్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి సరైన ప్రక్రియ పాటించకుండా పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని ఆయన తన పిటిషన్‌లో తీవ్ర ఆరోపణలు చేశారు. ఒవైసీ తరఫున న్యాయవాది నిజాముద్దీన్ పాషా వాదనలు వినిపించారు. ఈ అంశంపై దాఖలైన ఇతర పిటిషన్లతో కలిపి తమ పిటిషన్‌ను కూడా గురువారం విచారణకు స్వీకరించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనాన్ని కోరారు. ఈ అభ్యర్థనను పరిశీలిస్తామని, సంబంధిత కేసులతో కలిపి విచారణ జాబితాలో చేర్చే అంశాన్ని చూస్తామని సీజేఐ తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తక్షణమే స్టే విధించాలని ఒవైసీ తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా ఫారం-6 దరఖాస్తులకు సంబంధించి మ్యాపింగ్ వంటి నిబంధనలు ఓటర్లకు భారంగా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు ఇదే అంశంపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒవైసీ పిటిషన్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పిటిషన్లన్నింటినీ కలిపి సుప్రీంకోర్టు రేపు విచారించనుంది.

కరెంట్ కోతలపై రేవంత్ రెడ్డి ఉగ్రరూపం

మొదటిపేజీ తరువాయి – నిప్పులు చెరిగారు. ఎన్నిసార్లు ఆదేశాలు ఇచ్చినా పరిస్థితిలో మార్పు రాకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సీఎం, అధికారులు తమ తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని, ఉన్నతస్థాయి అధికారులను సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడబోనని గట్టి హెచ్చరిక జారీ చేశారు. బుధవారం విద్యుత్ సరఫరా పరిస్థితిపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. భవిష్యత్తులో విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ, ఉత్పత్తిని పెంచేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నైనీ, మహానది నుంచి బొగ్గు సరఫరాకు పూర్తిస్థాయిలో లింకేజీలు ఉన్నప్పటికీ, విద్యుత్ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో ఎందుకు జరగడం లేదని నిలదీశారు. "పదేపదే చెప్పినా మీలో చలనం రావడం లేదు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? ఇదే నిర్లక్ష్యం కొనసాగితే ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ చీఫ్ సెక్రటరీ), జెన్‌కో సీఎండీ సహా ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. విద్యుత్ కోతలకు గల కారణాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని, సరఫరాను సాధారణ స్థితికి తెచ్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

యూకే మేయర్లతో సీఎం భేటీ

అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మేయర్ల ప్రతినిధి బృందం కలిసింది. ఈ సమావేశంలో తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా హెల్త్‌కేర్, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, ఏరోస్పేస్, టెక్స్‌టైల్స్, పరిశోధన, తయారీ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను సీఎం వారికి వివరించారు. రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు, వ్యాపార అనుకూల వాతావరణం ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా "యూకే-ఇండియా సీఈటీఏ అండ్ రీజనల్ సినర్జీస్" అనే అంశంపై యూకే-ఇండియా బిజినెస్ కౌన్సిల్ రూపొందించిన నివేదికను సీఎం ఆవిష్కరించారు. అనంతరం, డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న "ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026"కు హాజరు కావాల్సిందిగా యూకే ప్రతినిధులను ఆయన సాదరంగా ఆహ్వానించారు.

షార్జాలో భారతీయుడికి జాక్‌పాట్.. లాటరీలో రూ. 13 కోట్లు!

మొదటిపేజీ తరువాయి – యూఏఈలోని షార్జాలో నివసిస్తున్న కిషోర్ అనే ప్రవాస భారతీయుడిని అదృష్టం వరించింది. ఆయన ఏకంగా 5 మిలియన్ దిర్హామ్‌ల (సుమారు రూ. 13 కోట్లు) లాటరీ గెలుచుకున్నారు. యూఏఈ లాటరీలో రెండో బహుమతిని ఆయన సొంతం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. అక్టోబర్ 3న యూఏఈ లాటరీ నిర్వాహకులు డ్రా తీశారు. ఈ డ్రాలో కిషోర్ కొనుగోలు చేసిన టికెట్‌కు రెండో బహుమతి దక్కింది. ఆయన అధికారిక వెబ్‌సైట్ ద్వారా 50 దిర్హామ్‌లు (సుమారు రూ. 1300) వెచ్చించి ఈ టికెట్‌ను కొనుగోలు చేశారు. లాటరీ ఫలితాలు వెలువడిన తర్వాత, విజేతల జాబితాలో తన పేరు చూసి మొదట నమ్మలేకపోయానని కిషోర్ తెలిపారు. ఆ తర్వాత తన వద్ద ఉన్న టికెట్ నంబర్‌తో సరిచూసుకుని, విజేతను తానేనని నిర్ధారించుకున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. ఈ లాటరీ డ్రాలో 30 మిలియన్ దిర్హామ్‌ల (సుమారు రూ. 78 కోట్లు) భారీ జాక్‌పాట్‌ను ఎవరూ గెలుచుకోలేదని నిర్వాహకులు తెలిపారు. కిషోర్ లాటరీ గెలిచిన విషయాన్ని యూఏఈ లాటరీ నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఒక్క లాటరీ టికెట్‌తో రాత్రికి రాత్రే కోటీశ్వరుడైన కిషోర్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

ఎన్నికల ముందు ఇరాన్‌పై దాడి?.. ట్రంప్, నెతన్యాహు మధ్య రహస్య చర్చలు!

మొదటిపేజీ తరువాయి – ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇరాన్‌పై కొత్తగా సైనిక చర్య చేపట్టే అంశంపై ఇరు దేశాల నేతలు చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల కథనాలు వెల్లడిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు మధ్య గత వారం ఈ కీలక సంభాషణలు జరిగినట్లు పలువురు అధికారులు తెలిపారు. ఈ పరిణామం మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలను కమ్ముకునేలా చేస్తోంది. ఇజ్రాయెల్ నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఇరాన్ తన అణు కార్యక్రమానికి సంబంధించిన కొన్ని భాగాలను పునరుద్ధరించే ప్రయత్నాల్లో ఉందని నెతన్యాహు, ట్రంప్‌కు వివరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'పికాక్స్ మౌంటెన్' వంటి ప్రదేశాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సైనిక చర్యను పునఃప్రారంభించేందుకు నెతన్యాహు తీవ్ర ఆసక్తి చూపారని, దీనిపై ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆయనకు చెప్పినట్లు ఒక అమెరికా అధికారి పేర్కొన్నారు. అయితే, ట్రంప్ దీనిపై ఎటువంటి కచ్చితమైన హామీ ఇవ్వలేదని సమాచారం. మొదట ఈ ఆలోచనకు ట్రంప్ సానుకూలంగా ఉన్నప్పటికీ, తన సలహాదారులతో సంప్రదించిన తర్వాత వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, సెంట్రల్ కమాండ్ నాయకత్వం సైనిక చర్యకు మొగ్గు చూపగా, ట్రంప్ సలహాదారుల్లో మెజారిటీ సభ్యులు మాత్రం ప్రస్తుతానికి ఆర్థిక ఆంక్షల ఒత్తిడిని కొనసాగించడమే మేలని సూచించినట్లు సమాచారం. అమెరికా మధ్యంతర ఎన్నికలకు ముందు ఇరాన్‌పై దాడి చేయబోమని ట్రంప్ బహిరంగంగా ప్రకటించడానికి ముందే ఈ చర్చలు జరగడం గమనార్హం. ఈ పరిణామం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇజ్రాయెల్‌లో అక్టోబర్ 27న, అమెరికాలో నవంబర్ 3న మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి సమయంలో ఇరాన్‌పై భారీ సైనిక చర్యకు దిగితే, అది రెండు దేశాల ఎన్నికల్లోనూ ప్రధాన ప్రచారాంశంగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల వైఖరిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే, ఈ వార్తలను వైట్‌హౌస్ ఖండించింది. మధ్యంతర ఎన్నికలకు ముందు ఇరాన్‌పై ఎటువంటి దాడి ఉండదని అధ్యక్షుడు స్పష్టం చేశారని, యుద్ధాన్ని పునరుద్ధరించే అంశంపై నేతలు చర్చించలేదని పేర్కొంది. మరోవైపు, నెతన్యాహు కార్యాలయం స్పందిస్తూ.. ట్రంప్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని ధ్రువీకరించింది. కానీ, చర్చల సారాంశంపై వ్యాఖ్యానించేందుకు నిరాకరించింది. ఏది ఏమైనప్పటికీ, భవిష్యత్తులో అధ్యక్షుడి నుంచి ఆదేశాలు వస్తే వెంటనే స్పందించేందుకు ఇజ్రాయెల్ సైన్యం, అమెరికా సెంట్రల్ కమాండ్ పూర్తిస్థాయిలో సన్నాహాలు పూర్తిచేసి అప్రమత్తంగా ఉన్నట్లు తెలుస్తోంది.

నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు.. వాటిని మెడల్స్ గా భావిస్తా

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తన లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసుకున్నా తానేమీ వెనుకంజ వేయబోనని, ఆ కేసులను మెడల్స్ గా భావిస్తానని అన్నారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నేడు జన్‌పథ్‌లోని సాగర్ రత్న రెస్టారెంట్‌లో విపక్ష ఎంపీల భోజన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని, 'ఓట్ల దొంగతనం' అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ.. 'ఇది లంచ్ మాత్రమే కాదు, ఒక లాంచ్ కూడా కావచ్చు' అని చమత్కరించారు. కాగా, మంవారం 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న విపక్ష ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలు ఆకాశవాణి భవన్‌లోకి ప్రవేశించి సుమారు 8 గంటల పాటు బైఠాయించారు. అనుమతి లేకుండా భవనంలోకి ప్రవేశించినందుకు పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌పై స్పందిస్తూ రాహుల్ గాంధీ, "నాపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. నా లక్ష్యం 100" అని తేలికగా వ్యాఖ్యానించారు. భోజన భేటీ అనంతరం, ఎంపీలందరూ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లో బయలుదేరారు. మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసులు జంతర్ మంతర్, ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లే మార్గాల్లో భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.

తెలంగాణను గ్లోబల్ పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దుతాం: సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి – తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సమఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన, 'తెలంగాణ రైజింగ్--2047' విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలను వివరించారు. రాష్ట్రాన్ని 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా సుమారు 5 శాతంగా ఉందని, దానిని 10 శాతానికి పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

CURE, PURE, RARE ప్రాంతాల అభివృద్ధి

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం తెలంగాణను మూడు ప్రధాన ప్రాంతాలుగా విభజించి అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని రేవంత్ రెడ్డి వివరించారు.

ఞు=ఞు:ల్ హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని ప్రాంతాన్ని ఐటీ, సేవారంగం, అత్యాధునిక సాంకేతికత, ఆవిష్కరణలకు కేంద్రంగా అభివృద్ధి చేయనున్నారు.

౧ు=ఞు:ల్ ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యనున్న ప్రాంతంలో తయారీ పరిశ్రమలు, పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్స్ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

--ాౠ=ఞు:ల్ గ్రామీణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా వ్యవసాయం, ఆహార శుద్ధి పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, గ్రామీణ ఉపాధి అవకాశాలను పెంచనున్నారు.

పెట్టుబడిదారులకు పూర్తి భరోసా

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అవసరమైన సహకారం, రక్షణ కల్పిస్తుందని సీఎం హామీ ఇచ్చారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలతో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేస్తామని తెలిపారు. స్థానిక పారిశ్రామికవేత్తలు కూడా నూతన పారిశ్రామిక విధానంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటివరకు చాలామంది స్థానిక పెట్టుబడిదారులు కార్పొరేట్ సంస్థలకు సేవలు అందించే రంగాలపై దృష్టి సారించారని పేర్కొంటూ, ఇకపై మన ప్రాంతానికి చెందిన పారిశ్రామికవేత్తలు స్వయంగా పెట్టుబడులు పెట్టి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

అభివృద్ధే ప్రధాన ఎజెండా

2047 నాటికి భారత్ స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తిచేసుకోనుందని సీఎం గుర్తుచేశారు. అప్పటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్--2047' లక్ష్యాన్ని సాధించడంలో రాష్ట్రాల సహకారం కీలకమని అన్నారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో మాత్రమే ఉండాలని, మిగతా సమయంలో అభివృద్ధిపైనే ప్రధానంగా దృష్టి పెట్టాలని అభిప్రాయపడ్డారు. సుమారు 400 ఏళ్ల చరిత్ర కలిగిన చార్మినార్ హైదరాబాద్‌కు గుర్తింపుగా నిలిచిందని, అనంతరం హైటెక్ సిటీ ప్రపంచ పెట్టుబడులకు మరో కీలక కేంద్రంగా అవతరించిందని సీఎం పేర్కొన్నారు. ఇదే తరహాలో తెలంగాణను మరింత అభివృద్ధి చేసి అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

మహిళా సాధికారతకు ప్రాధాన్యం

మహిళల ఆర్థిక స్వావలంబనకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు రూ.61,000 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని పేర్కొన్నారు. మహిళలు ఆర్టీసీ బస్సుల యజమానులుగా, పెట్రోల్ బంకుల నిర్వాహకులుగా, సౌర విద్యుత్ ప్లాంట్లలో భాగస్వాములుగా ఎదిగేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు మహిళలు, యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహించాలని సమఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు.

యువతకు స్ఫూర్తిగా విజయగాథలు

పూర్వం వస్తు మార్పిడి విధానం నుంచి నేటి ఆధునిక వ్యాపార పద్ధతుల వరకు వాణిజ్య రంగం అనేక మార్పులను ఎదుర్కొందని సీఎం పేర్కొన్నారు. ఈ మార్పులను అర్థం చేసుకుంటూ కొత్త వ్యాపార విధానాలను అనుసరించడంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు సినీ, రాజకీయ రంగాల్లో వివిధ రంగాల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకున్నారని సీఎం ప్రస్తావించారు. ఇలాంటి విజయగాథలను నమోదు చేసి, భవిష్యత్ తరాలకు అందించాలని ఛాంబర్ ప్రతినిధులకు సూచించారు. కొత్త తరం అభివృద్ధికి, పారిశ్రామిక రంగ విస్తరణకు వేదికగా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించిన నిర్వాహకులను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యాల సాధనలో ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు, స్థానిక వ్యాపారులు, మహిళలు, యువత కలిసి ముందుకు సాగాలని సీఎం పిలుపునిచ్చారు.

అంబిర్ చెరువు కట్టపై అంగరంగ వైభవంగా బతుకమ్మ--దసరా ఉత్సవాలు!

మహిళలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం -- మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.......

శేరిలింగంపల్లి నిలువుటద్దం ప్రతినిధి: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ--దసరా ఉత్సవాలను ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తెలిపారు. ప్రతి సంవత్సరం తన ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించే ఈ వేడుకలను ఈసారి కూడా అంబిర్ చెరువు కట్టపై కన్నుల పండువగా జరిపేందుకు సన్నాహాలు చేపట్టినట్లు వెల్లడించారు. ఉత్సవాలు నిర్వహించనున్న ప్రాంగణాన్ని సందర్శించిన వెంకటేష్ గౌడ్ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. బతుకమ్మ ఆడేందుకు వచ్చే మహిళలు, తెలంగాణ ఆడపడుచులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

మహిళలకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతీక అని వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా ఉత్సవ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అంబిర్ చెరువు కట్టపై జేసీబీ సహాయంతో మైదానాన్ని చదును చేయించి, గుంతలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. డ్రైనేజ్ గుంతలు సహా ఇతరత్రా లైటింగ్, మంచినీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఉత్సవాలు జరిగే ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించి, మహిళలకు సౌకర్యవంతంగా బతుకమ్మ ఆడుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

ఐక్యతకు ప్రతీకగా బతుకమ్మ--దసరా సంబరాలు

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బతుకమ్మ, దసరా ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించేందుకు స్థానిక ప్రజలు, కాలనీ వాసులు, యువత, మహిళా సంఘాలు సహకరించాలని వెంకటేష్ గౌడ్ కోరారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ఈ పండుగను ఐక్యమత్యంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలనలో శివరాజ్ గౌడ్, నరసింహులు, నర్సయ్య, గిరి, సత్యం, వర్మ, ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ--దసరా ఉత్సవాల వివరాలు

బతుకమ్మ ఉత్సవాలు
తేదీ: 18 అక్టోబర్ 2026, ఆదివారం
సమయం: సాయంత్రం 6 గంటలకు
వేదిక: శివమ్మ కాలనీ రామాలయం సమీపంలో, అంబిర్ చెరువు కట్టపై

దసరా ఉత్సవాలు
తేదీ: 20 అక్టోబర్ 2026, మంగళవారం
సమయం: సాయంత్రం 6 గంటలకు
వేదిక: శివమ్మ కాలనీ రామాలయం సమీపంలో, అంబిర్ చెరువు కట్టపై

ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ--దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాదులు

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను ఆచరణలో పెట్టాలి

జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు -- శిశుమంగళ్ అనాథాశ్రమంలో సేవా కార్యక్రమాలు.....

గచ్చిబౌలి, అక్టోబర్ 15 (నిలువుటద్దం ప్రతినిధి): భారతరత్న, మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని, విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అభ్యసిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిపోయిన రామస్వామి యాదవ్ పిలుపునిచ్చారు. విద్య అనేది కేవలం ఉద్యోగం సంపాదించడానికి మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సంస్కారానికి, సామాజిక బాధ్యతకు, దేశ పురోగతికి పునాది అని ఆయన స్పష్టం చేశారు. అక్టోబర్ 15న జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లిలో ఉన్న శిశుమంగళ్ అనాథాశ్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన, సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆశ్రమంలోని విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసి వారి పట్ల ఆప్యాయతను చాటుకున్నారు.

విద్యార్థులతో కలాంకు విడదీయరాని అనుబంధం

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తాడిపోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినమైన అక్టోబర్ 15ను జాతీయ విద్యార్థి దినోత్సవంగా గుర్తిస్తూ విద్యార్థుల ప్రాధాన్యతను చాటిచెప్పడం ఎంతో విశిష్టమైన విషయమని పేర్కొన్నారు. విద్య పట్ల కలాంకు ఉన్న అపారమైన నిబద్ధత, విద్యార్థులతో ఆయనకు ఉన్న అనుబంధం, యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. విద్యార్థులే దేశానికి నిజమైన సంపద అని, వారి ఆలోచనలు, కలలు, సృజనాత్మకత, కృషి దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన మార్గదర్శకత్వం అందించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అందుకే జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా విద్యార్థుల బాధ్యతలను గుర్తుచేసుకోవడంతో పాటు, వారి విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

భారత అంతరిక్ష, రక్షణ రంగాల అభివృద్ధిలో కలాం కీలక పాత్ర

డాక్టర్ అబ్దుల్ కలాం భారతదేశ 11వ రాష్ట్రపతిగా దేశ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని రామస్వామి యాదవ్ అన్నారు. ప్రముఖ శాస్త్రవేత్తగా భారత అంతరిక్ష పరిశోధన, రక్షణ సాంకేతిక పరిజ్ఞానం, క్షిపణి అభివృద్ధి, అణు సామర్థ్యాల బలోపేతంలో విశేషమైన సేవలు అందించారని వివరించారు. డీఆర్‌డీఓ, ఇస్రో సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించిన కలాం, భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. భారత క్షిపణి కార్యక్రమం అభివృద్ధిలో ఆయన అందించిన సేవల కారణంగా ఆయనకు 'మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అనే గౌరవప్రదమైన పేరు లభించిందని తెలిపారు. ఉపగ్రహ ప్రయోగ వాహనాల అభివృద్ధి నుంచి రక్షణ రంగానికి అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వరకు ఎన్నో కీలక రంగాల్లో ఆయన చేసిన కృషి భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిందని కొనియాడారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధించిన విజయాలతో పాటు, దేశ యువతలో విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించడం, పరిశోధనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం ఆయన జీవిత లక్ష్యాల్లో ముఖ్యమైనవని పేర్కొన్నారు.

విజన్ 2020తో అభివృద్ధి చెందిన భారతదేశమే లక్ష్యం

భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపాలనే మహోన్నత లక్ష్యంతో డాక్టర్ కలాం 'విజన్ 2020' ఆలోచనను ముందుకు తీసుకువచ్చారని రామస్వామి యాదవ్ తెలిపారు. విద్య, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయం, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృద్ధి వంటి రంగాల్లో పురోగతి సాధించినప్పుడే దేశం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని కలాం విశ్వసించారని వివరించారు. దేశ అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక పురోగతి మాత్రమే కాదని, ప్రతి పౌరుడికి విద్య, ఆరోగ్యం, గౌరవప్రదమైన జీవనం, సమాన అవకాశాలు అందుబాటులో ఉండటమని పేర్కొన్నారు. యువతలో ఆత్మవిశ్వాసం, నైతిక విలువలు, క్రమశిక్షణ, శాస్త్రీయ దృక్పథం పెంపొందితే భారతదేశం మరింత శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందని అన్నారు.

మానవతావాదానికి నిలువెత్తు నిదర్శనం కలాం జీవితం

కలాం శాస్త్రవేత్తగా మాత్రమే కాకుండా, మానవతావాదిగా కూడా ప్రత్యేక గుర్తింపు పొందారని రామస్వామి యాదవ్ అన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు వినియోగించాలనే ఆలోచనతో ఆయన పనిచేశారని తెలిపారు. వికలాంగులకు తేలికైన కృత్రిమ అవయవాల రూపకల్పనకు సంబంధించిన ప్రయత్నాలు, గుండె రోగులకు ఉపయోగపడే తక్కువ ఖర్చుతో కూడిన వైద్య పరికరాల అభివృద్ధి వంటి కార్యక్రమాల్లో ఆయన కృషి ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తాయని పేర్కొన్నారు. సరళమైన జీవనశైలి, ఉన్నతమైన ఆలోచనలు, దేశం పట్ల అంకితభావం, ప్రజలతో సన్నిహితంగా మెలిగే స్వభావం కలాంకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని అన్నారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో పాటు అనేక జాతీయ, అంతర్జాతీయ గౌరవాలు ఆయనను వరించాయని గుర్తుచేశారు. ఆయన జీవితం ప్రతి తరానికి స్ఫూర్తినిచ్చే ఆదర్శమని కొనియాడారు.

విద్యార్థులు కలలు కనాలి.. వాటి సాకారానికి కృషి చేయాలి

నేటి విద్యార్థులు డాక్టర్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని రామస్వామి యాదవ్ సూచించారు. కలలు కనడం అంటే నిద్రలో కనిపించే దృశ్యాలు మాత్రమే కాదని, మన జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించేందుకు నిరంతరం శ్రమించడమే నిజమైన కల అని ఆయన సందేశాన్ని గుర్తుచేశారు. విద్యార్థులు చదువులో ఏకాగ్రత, పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పాఠ్యపుస్తకాల పరిజ్ఞానంతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానం, కంప్యూటర్ నైపుణ్యాలు, భాషా సామర్థ్యాలు, సృజనాత్మక ఆలోచనా విధానం కూడా ఎంతో అవసరమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సాంకేతిక మార్పులను అర్థం చేసుకొని, వాటికి అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇంగ్లిష్‌తో పాటు మాతృభాషపై పట్టు సాధించాలని, స్పష్టంగా మాట్లాడటం, చక్కగా రాయడం, మంచి చేతిరాతను అలవర్చుకోవడం, నిత్యం పుస్తక పఠనం చేయడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. విద్య వల్ల జ్ఞానం మాత్రమే కాకుండా ధైర్యం, ఆత్మవిశ్వాసం, మంచి చెడులను గుర్తించే విచక్షణ, సమాజం పట్ల బాధ్యత కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. మార్కుల కోసం మాత్రమే చదవకుండా, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.. ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మద్యపానం, ధూమపానం, మాదకద్రవ్యాల వినియోగం వంటి చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని రామస్వామి యాదవ్ సూచించారు. సమయాన్ని వృథా చేసే విధంగా సోషల్ మీడియాకు అతిగా అలవాటు పడకుండా, సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యాభివృద్ధి, విజ్ఞాన సముపార్జన, నైపుణ్యాల పెంపునకు ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం, యోగా, ధ్యానం అలవర్చుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి పొందడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, సమస్యలు ఎదురైనప్పుడు వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ అవసరమైనప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దల సలహాలు తీసుకోవాలని తెలిపారు.

అనాథాశ్రమ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపడమే లక్ష్యం

శిశుమంగళ్ అనాథాశ్రమంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, డాక్టర్ కలాం జీవిత విశేషాలను తెలియజేసి వారిలో ఉన్నత ఆశయాలను నాటడం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన పిల్లలకు అండగా నిలవడం, వారికి ప్రేమాభిమానాలు అందించడం, విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలతో పాటు, వారి భవిష్యత్తుపై సానుకూల ఆలోచనలు కలిగించే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు తమపై తాము నమ్మకం పెంచుకొని, తమ జీవితాలకు తామే మార్గదర్శకులుగా ఎదగాలని, సాధించిన విజయాలను సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని పిలుపునిచ్చారు.

కలాంకు నిజమైన నివాళి.. ఆయన ఆశయాల సాధనే!

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను మాటల్లోనే కాకుండా చేతల్లోనూ ఆచరించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని రామస్వామి యాదవ్ అన్నారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అభ్యసించి, నైతిక విలువలను అలవర్చుకొని, ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో జ్ఞానం, క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి పెంపొందినప్పుడే కలాం కలలుగన్న అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యతో వ్యక్తి ఎదుగుతాడని, వ్యక్తుల అభివృద్ధితో సమాజం ముందుకు సాగుతుందని, సమాజ పురోగతితో దేశం ప్రపంచంలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిశుమంగళ్ అనాథాశ్రమం నిర్వాహకులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, జీవి రావు, శివరామకృష్ణ, పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ కలాం చిత్రపటానికి నివాళులర్పించి, విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసిన అనంతరం విద్య ప్రాముఖ్యత, క్రమశిక్షణ, లక్ష్యసాధన, దేశాభివృద్ధిలో యువత పాత్రపై అవగాహన కల్పించారు.

రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు కేంద్రంగా పటాన్చెరు

- ప్రతి విద్యార్థి దినచర్యలో క్రీడలు భాగం కావాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలు ప్రారంభం
- బందోబస్తులో పోలీసుల వైఫల్యంపై డీజీపీ, సీఎంకు ఫిర్యాదు చేస్తాం

పటాన్చెరు, నిలువుటద్దం ప్రతినిధి: రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు పటాన్చెరును ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థి దైనందిన జీవితంలో క్రీడలు భాగం కావాలని, క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. పటాన్చెరు డివిజన్‌లోని మైత్రి మైదానంలో గురువారం 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాలబాలికల రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలను జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలకు చెందిన 200 మందికి పైగా క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

బందోబస్తులో పోలీసుల వైఫల్యం!

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు తగిన పోలీసు బందోబస్తు కల్పించడంలో పటాన్చెరు పోలీసులు విఫలమయ్యారని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకులు హాజరయ్యే ప్రతిష్ఠాత్మక పోటీలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర డీజీపీ, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.

సొంత నిధులతో క్రీడాకారులకు సదుపాయాలు

క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. క్రీడాకారులకు సంపూర్ణ మద్దతు అందిస్తూ, పటాన్చెరులో క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. స్థానిక ప్రతిభకు ప్రోత్సాహం అందించి జాతీయ స్థాయి పోటీలకు పటాన్చెరు వేదికగా నిలిచేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, పృథ్వీరాజ్, అశోక్, వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గీతంలో ప్రపంచ కూచిపూడి దినోత్సవం

'నాట్యోత్సవ 2026' పేరిట తన నాట్యశాస్త్ర కౌశలాన్ని ప్రదర్శించి, మన్ననలను అందుకున్న విద్యార్థులు

పటాన్ చెరు నిలువుటద్దం ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని సంస్కృతి విద్యార్థి విభాగం గురువారం ప్రపంచ కూచిపూడి దినోత్సవాన్ని 'నాట్యోత్సవ 2026' పేరిట ఘనంగా జరుపుకుంది. పూజ్య గురువు, పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చిన సత్యం, కూచిపూడిలో ఆయన చిరస్థాయిగా నిలిపిన వారసత్వానికి నివాళులు అర్పించారు. ప్రార్థనా గీతంతో ఆరంభమైన ఈ కార్యక్రమం మంగళంతో ముగిసింది. బ్రహ్మాంజలి, జతీస్వరం, మురుగ శబ్దం, భామాకలాపం, తరంగం వంటి సంప్రదాయ కూచిపూడి ప్రదర్శనల ద్వారా తొమ్మిది మంది విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. అభిగ్న మురుగ శబ్దం యొక్క భావ వ్యక్తీకరణ ప్రదర్శన, భామాకలాపంలో సత్యభామగా హర్ష పోషించిన అభినయం ప్రేక్షకుల నుంచి ఉత్సాహభరితమైన ప్రశంసలను అందుకుంది. నాట్య నివేదన వ్యవస్థాపకుడు, ముఖ్య అతిథి గురువు చిరంజయ్ పొద్దార్ కూచిపూడిలో నైపుణ్యం సాధించడానికి అవసరమైన కఠిన శిక్షణ, అంకితభావాన్ని గుర్తుచేసుకున్నారు. తమ గురువు డాక్టర్ వెంపటి చిన సత్యం కళారూపానికి చేసిన అమూల్యమైన సహకారాన్ని బహుదా ప్రశంసిస్తూ, సంప్రదాయ కళలను నేర్చుకోవడానికి, సంరక్షించడానికి భక్తి అవసరమని ఉద్ఘాటించారు. ఈ వేడుకలలో విదుషి అంజు అరవింద్, విద్వాన్ ఆనందు మురళి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఐటీ హైదరాబాదును సందర్శించిన గీతం విద్యార్థులు

అధునాతన పరిశోధన, వర్ధమాన సాంకేతికతలపై ప్రత్యక్ష అవగాహన అధునాతన పరిశోధన, వర్ధమాన సాంకేతికతలపై ప్రత్యక్ష అవగాహనకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని 33 మంది విద్యార్థులు, నలుగురు అధ్యాపకులతో కలిసి గురువారం ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదు (ఐఐటీహెచ్)ని సందర్శించారు. గీతం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా, వారు ఐఐటీలోని మెకానికల్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాల పనితీరును పరిశీలించారు. శాస్త్రీయ, ఇంజనీరింగ్ ఆవిష్కరణపై విద్యార్థుల అవగాహనను విస్తృతం చేయడంతో పాటు (గ్రాజువీ) విద్య, పరిశోధనలలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ సందర్శన ముఖ్య లక్ష్యం. రోబోటిక్స్ ప్రయోగశాల, సాఫ్ట్ మ్యాటర్, మైక్రోస్విమ్మర్స్ ప్రయోగశాల, ఇన్నోవేషన్ హబ్, కాంక్రీట్ ప్రయోగశాల, విండ్ టన్నెల్ ప్రయోగశాల వంటి ఐదు కేంద్రాలను గీతం విద్యార్థుల బృందం సందర్శించింది. ఈ ప్రయోగశాలలు విద్యార్థులకు స్వయం ప్రతిపత్తి (అటానమస్) రోబోట్లు, డ్రోన్లు, నీటి అడుగున తనిఖీ వ్యవస్థలు, కృత్రిమ మైక్రోస్విమ్మర్లు, రాపిడ్ ప్రోటోటైపింగ్, త్రీడీ ప్రింటింగ్, అధునాతన కాంక్రీట్ సాంకేతికతలు, విండ్ టన్నెల్ పరీక్షలతో సహా అనేకరకాల అనువర్తనాలను పరిచయం చేశాయి. ఈ అనుభవాలు అత్యాధునిక పరిశోధనలు, విభిన్న ఇంజనీరింగ్ విభాగాలలో వాటి ఆచరణాత్మక అనువర్తనాలపై విలువైన అవగాహనను అందించాయి. ఈ సందర్శన తరగతి గదికి అతీతంగా ఒక సుసంపన్నమైన అభ్యాస అనుభవాన్ని అందించింది. ఇది శాస్త్రీయ జిజ్ఞాస, ఆవిష్కరణ, పరిశోధన-ఆధారిత ఆలోచనా విధానాన్ని పెంపొందించింది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా, గీతం విశ్వవిద్యాలయంలోని మహిళా సాధికారత విభాగం ఉన్నత విద్య, శాస్త్రం, సాంకేతికత, అంతర్ విభాగ పరిశోధనలలో అవకాశాలను అన్వేషించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తోంది. ఈ సందర్శనలో అధ్యాపకులు డాక్టర్ కె. మల్లేశ్వరి, టి.రాజ్ ప్రియాంక, డాక్టర్ జ్యోతి రశ్మి నాయక్, డాక్టర్ సౌపర్ణి పాల్ పాల్గొన్నారు.

విద్యుత్ నగర్‌లో ఘనంగా

దసరా ఐక్యత గీతం ఆవిష్కరణ

శ్రీదేవి ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం..

ఆర్ఆర్ టీమ్ బృందానికి అభినందనలు



సంగారెడ్డి/ పటాన్చెరు అక్టోబర్ 15,(నిలువుటద్దం ప్రతినిధి): దసరా పండుగను పురస్కరించుకుని ప్రజల్లో ఐక్యతా భావాన్ని పెంపొందించడంతోపాటు పండుగ విశిష్టతను చాటిచెప్పే ఉద్దేశంతో రూపొందించిన 'దసరా ఐక్యత గీతం' ఆవిష్కరణ కార్యక్రమం విద్యుత్ నగర్‌లోని న్యూ ఎంఐజీ, రోడ్డు నంబర్ 10లో శ్రీదేవి ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా ఐక్యత గీతాన్ని ఆవిష్కరించి, పాట రూపకల్పనలో భాగస్వాములైన బృంద సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రవి చారి, యువ కిషోర్, మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవడం ద్వారా సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం, సామాజిక ఐక్యత మరింత బలపడతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రజల్లో ఐక్యత, ధర్మం, దేశభక్తి భావాలను పెంపొందించేలా దసరా ఐక్యత గీతాన్ని రూపొందించడం అభినందనీయమని వారు అన్నారు. పాటలోని సందేశం ప్రజలకు చేరువ కావడంతోపాటు పండుగల ద్వారా సమాజంలో ఐక్యతా స్ఫూర్తి మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దసరా ఐక్యత గీతాన్ని రూపొందించిన ఆర్ఆర్ టీమ్ బృందానికి అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ సమాజానికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని శుభాకాంక్షలు తెలిపారు..

ప్రభుత్వ విద్యాభివృద్ధిలో కార్పొరేట్ సంస్థలు భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రూ.32 లక్షలతో నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణం

పటాన్ చెరు, నిలువుటద్దం ప్రతినిధి: ప్రభుత్వ విద్యా వ్యవస్థ అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరింత భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాశిరెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ రూ. 32 లక్షల వ్యయంతో నిర్మించనున్న నాలుగు అదనపు తరగతి గదుల పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో పాటు పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరిన్ని విద్యాసంస్థలు అవసరమని, ఈ దిశగా స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భాస్కర్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, ప్రధానోపాధ్యాయురాలు సరిత, రౌండ్ టేబుల్ ఇండియా సైబరాబాద్ వన్ చైర్మన్ ప్రశాంత్, నాయకులు పరమేష్, ఐలేష్, రాజు, సంస్థ ప్రతినిధులు లక్ష్య జైన్, నిర్మల్ గుప్తా, ఆనంద సాగర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నిష్పలాంటి నిజాల ప్రతిబింబం
నిలువుటద్దం
శుక్రవారం 16-10-2026

సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు

ఈ కార్యక్రమం బాలానగర్ ఏసీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా కూకట్ పల్లి జోన్ డీసీపీ రితిరాజ్ ఐపీస్ ముఖ్యధితిగా హాజరై పాల్గొన్న సిబ్బందికి బహుమతులు అందజేశారు. బతుకమ్మ వేడుకలలో బాలానగర్, అల్లాపూర్, కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ మహిళా సిబ్బంది హాజరై పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది, చుట్టూ చేరి సాంప్రదాయ బతికమ్మా పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ, కోలాటం ఆడుతూ, బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ పండుగను జరిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు ప్రశాంత్, స్వామి గౌడ్, నవీన్, ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసేవలో ముందుండే నాయకుడు అరేకపూడి గాంధీకి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన దొడ్ల వెంకటేష్ గౌడ్, దొడ్ల రామకృష్ణ గౌడ్........

శేరిలింగంపల్లి, నిలువుటద్దం ప్రతినిధి: శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అరేకపూడి గాంధీని శాలువాతో సత్కరించి తమ శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం మహంకాళి నగర్‌లోని ఆశా నగర్‌లో ఉన్న దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరేకపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, పాస్టర్లు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొని అరేకపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అందరి సమక్షంలో కేక్ కట్ చేసి పరస్పరం ఆనందాన్ని పంచుకుంటూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల నాయకులు, కాలనీ ప్రతినిధులు ఒకచోట చేరి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

సుప్రజా హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఎంపీ ఈటల రాజేందర్.. బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరు

హఫీజ్‌పేట్‌లో నూతన ఆసుపత్రి ప్రారంభం.. నిర్వాహకుల ఘన స్వాగతం, సన్మానం........

శేరిలింగంపల్లి, నిలువుటద్దం ప్రతినిధి: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హఫీజ్‌పేట్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రజా హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావులకు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించి, శాలువాలతో సత్కరించారు. హఫీజ్‌పేట్ ప్రాంతంలో నూతన ఆసుపత్రి ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు, వైద్య సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

9వ ఫేజ్ కాలనీ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలి!

నూతన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందనలు..........

శేరిలింగంపల్లి నిలువుటద్దం ప్రతినిధి: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని 9వ ఫేజ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అభినందనలు తెలియజేసి, వారి భవిష్యత్ కార్యాచరణ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

కాలనీ సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలి

కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన సభ్యులు కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, నివాసితుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. కాలనీలోని ప్రజల అవసరాలను గుర్తించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కాలనీ అభివృద్ధి అనేది ఒక్కరి బాధ్యత మాత్రమే కాదని, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు సమష్టిగా ముందుకు వచ్చినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రజల నమ్మకంతో ఎన్నికైన నూతన కార్యవర్గం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, నివాసితుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కూడా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి కార్యక్రమాల్లో ఐకమత్యంతో పనిచేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు.

నూతన కార్యవర్గ సభ్యుల వివరాలు

9వ ఫేజ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎన్నికైన నూతన కార్యవర్గంలో:
అధ్యక్షుడు: చెల్లుబోయిన రమేష్
వైస్ ప్రెసిడెంట్లు: బ్రిజేష్, వెంకటరత్నం, వెంకటరెడ్డి
జనరల్ సెక్రటరీ: సీహెచ్ శ్రీనివాసరావు
జాయింట్ సెక్రటరీలు: యు. రాంగోపాల్, విజయ్ కుమార్ రాజు, సీతారామరాజు
లీగల్ అడ్వైజర్: జి. మీనాక్షి
ఆర్గనైజింగ్ సెక్రటరీ: హనుమంతరావు
ట్రెజరర్: బ్రహ్మారెడ్డి
కల్చరల్ సెక్రటరీ: వెంకట్ రాజు
కార్యవర్గ సభ్యులు: విశాలి, రమణ, కృష్ణారెడ్డి, ప్రసాద్ నాయక్, జి. శ్రీనివాస్, చంద్రమౌళి, ఎస్. శ్రీనివాసరావు.

అభివృద్ధి దిశగా నూతన కార్యవర్గం అడుగులు

నూతన కార్యవర్గ సభ్యులు కాలనీ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాల్లో అసోసియేషన్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో పాటు నూతన కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

"బీట్ పెట్రోలింగ్ పటిష్టం చేయాలి రాత్రి గస్తీ పెంచాలి: డీజీపీ సీవీ ఆనంద్"

24 గంటల్లో చిన్నారి హత్య కేసు ఛేదనపై పోలీసులకు ప్రశంసలు

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 15 నిలువుటద్దం: ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం.. నేరగాళ్లకు అవకాశం లేకుండా చేయడం.. నేరం జరిగిన తర్వాత స్పందించడమే కాకుండా, నేరం జరగకముందే అడ్డుకోవడం.. ఇదే లక్ష్యంతో పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తంగా పనిచేయాలని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. స్థానికంగా బీట్ పెట్రోలింగ్‌ను పటిష్టం చేయడంతో పాటు రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేయాలని ఆదేశించారు.

గస్తీ పెరిగితేనే ప్రజలకు భరోసా

నగర ప్రాంతాల్లో ప్రజల భద్రతకు పోలీసుల నిరంతర పర్యవేక్షణ కీలకం. ముఖ్యంగా రాత్రి వేళల్లో గస్తీని పెంచడం, అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా ఉంచడం, సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు అందుబాటులో ఉండటం ద్వారా నేరాలను ముందుగానే నియంత్రించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో బీట్ పెట్రోలింగ్‌ను కేవలం విధుల్లో భాగంగా కాకుండా, నేరాల నివారణకు కీలక సాధనంగా ఉపయోగించుకోవాలని డీజీపీ సూచించారు.

సాంకేతికతే కీలక ఆయుధం

మారుతున్న నేరాల తీరుకు అనుగుణంగా పోలీసులు కూడా తమ పని విధానాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని డీజీపీ స్పష్టం చేశారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్ (సీసీటీఎన్ఎస్)ను సమర్థంగా వినియోగించుకోవాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్తుల కదలికలను గుర్తించి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసుల దర్యాప్తులో వేగం, విధుల్లో సమన్వయం, ప్రజలకు సేవలందించడంలో జవాబుదారీతనం ఉండాలని ఆదేశించారు.

కేసుల ఛేదనలో మల్కాజిగిరి పోలీసులకు ప్రశంసలు

మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్‌లో ఈ ఏడాది నమోదైన సంచలన కేసులతో పాటు ఇతర కేసులను ఛేదించడంలో పోలీసులు చూపిన ప్రతిభను డీజీపీ అభినందించారు. ముఖ్యంగా ఐదేళ్ల చిన్నారి హత్య కేసును 24 గంటల్లో ఛేదించి నిందితుడిని అరెస్టు చేయడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సమర్థవంతమైన దర్యాప్తు, సమన్వయం, వేగవంతమైన చర్యలతో బాధితులకు న్యాయం జరిగేలా పోలీసులు పనిచేయాలని సూచించారు.

17 మంది అధికారులతో సమీక్ష

గురువారం నేరేడ్‌మెట్‌లోని మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ కార్యాలయాన్ని సందర్శించిన డీజీపీ సీవీ ఆనంద్.. వివిధ విభాగాల పనితీరు, కేసుల పురోగతి, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. 17 మంది అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. పోలీసు సేవల్లో వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణ, జవాబుదారీతనానికి ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు.

సిబ్బంది సమస్యలపైనా దృష్టి

పోలీసు సిబ్బందికి సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించిన డీజీపీ వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల భద్రతతో పాటు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కూడా ప్రాధాన్యమివ్వడం ద్వారా పోలీసు వ్యవస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దవచ్చనే దిశగా సమీక్ష సాగింది. సమావేశంలో పోలీసు కమిషనర్ సుమతి, డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

పేదరికానికి విద్యతో సమాధానం మైనారిటీ విద్యార్థులకు గురుకులాలే బంగారు బాట!

ప్రభుత్వ విద్యా సంకల్పానికి ప్రతిరూపం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు........

శేరిలింగంపల్లి నిలువుటద్దం ప్రతినిధి: నిప్పులాంటి నిజాలు ప్రతిబింబశీ. ఒక చిన్నారి పేద కుటుంబంలో పుట్టడం తప్పు కాదు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆ చిన్నారి ప్రతిభకు సరైన గుర్తింపు లభించకపోవడం సమాజం ఆలోచించాల్సిన విషయం. ప్రతిభ ఉండి, చదువుకోవాలనే తపన ఉండి, ఆర్థిక స్థోమత లేక వెనుకబడిపోతున్న పిల్లలకు నాణ్యమైన విద్య అందితే వారి జీవితాలే కాదు, కుటుంబాల భవిష్యత్తు కూడా మారుతుంది. ఈ ఆశయంతో తెలంగాణలో ప్రారంభమైన మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా వ్యవస్థ అనేక కుటుంబాలకు ఆశాకిరణంగా నిలుస్తోంది. మైనారిటీ వర్గాలకు చెందిన ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, భోజనం, క్రమశిక్షణతో కూడిన వాతావరణం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టింది. విద్యను కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, ఉన్నత లక్ష్యాలను సాధించాలనే పట్టుదల పెంపొందించడమే ఈ వ్యవస్థ ప్రధాన ఉద్దేశం.

ఎప్పుడు ప్రారంభమయ్యాయి? ఎవరి ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్నాయి?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం, అప్పటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన రెసిడెన్షియల్ విద్య అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (ఠీ=జు×రా) ఏర్పాటు చేశారు. ప్రభుత్వ అధికారిక వివరాల ప్రకారం, 2016--17 విద్యా సంవత్సరంలో తొలి విడతగా 71 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యాయి. 2017--18 విద్యా సంవత్సరంలో మరో 133 పాఠశాలలు ప్రారంభమయ్యాయి. దీంతో మొత్తం 204 పాఠశాలల వ్యవస్థ ఏర్పడింది. వీటిలో 107 బాలుర పాఠశాలలు, 97 బాలికల పాఠశాలలు ఉన్నాయి. అనంతరం ఈ పాఠశాలల్లో అనేకం రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలుగా కూడా అభివృద్ధి చెందాయి. ఇది కేవలం కొత్త పాఠశాలలను ప్రారంభించిన కార్యక్రమం మాత్రమే కాదు. మైనారిటీ కుటుంబాలకు తమ పిల్లలను నాణ్యమైన విద్యతో ఉన్నత స్థానాలకు చేర్చే అవకాశాన్ని విస్తరించిన సంక్షేమ విద్యా కార్యక్రమం.

204 పాఠశాలలు... రాష్ట్రవ్యాప్తంగా విద్యా విస్తరణ

ప్రభుత్వ సామాజిక-ఆర్థిక నివేదికల్లో నమోదైన వివరాల ప్రకారం, 2022--23 నాటికి తెలంగాణలో 204 మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయి. వీటిలో బాలురకు 107, బాలికలకు 97 సంస్థలు ఉన్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఈ విద్యాసంస్థలు విస్తరించాయి. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాలు, పట్టణాలు, ప్రాంతాల్లో ఈ సంస్థలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. అయితే ప్రతి పాఠశాల యొక్క ప్రస్తుత చిరునామా, పేరు, బాలురా--బాలికలా అనే వివరాలు తెలుసుకోవడానికి సొసైటీ తాజా అధికారిక పాఠశాలల జాబితాను పరిశీలించాలి. ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవాలి. 204 అనేది రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల ప్రారంభ విస్తరణకు సంబంధించిన అధికారికంగా నమోదైన సంఖ్య. ప్రస్తుత విద్యా సంవత్సరంలో పనిచేస్తున్న పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, విద్యార్థుల సంఖ్య, సిబ్బంది వివరాలు మారి ఉండవచ్చు.

మైనారిటీ కాంగ్రెస్ బలోపేతానికి నయీమ్ కృషి చేయాలి!

కూకట్‌పల్లి మైనారిటీ కాంగ్రెస్ వైస్ చైర్మన్‌గా నియామకం.. నయీమ్‌కు మున్నా అభినందనలు.........

కూకట్‌పల్లి, అక్టోబర్ 15, నిలువుటద్దం ప్రతినిధి: కూకట్‌పల్లి నియోజకవర్గ మైనారిటీ కాంగ్రెస్ వైస్ చైర్మన్‌గా మహమ్మద్ నయీమ్ నియమితులైన సందర్భంగా వీఐపీ మానవ హక్కుల సంఘం వ్యవస్థాపకుడు, అంతర్జాతీయ మానవ హక్కుల కార్యకర్త, న్యాయ నిపుణుడు మున్నా ఆయనకు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ మైనారిటీల సంక్షేమం, ప్రజా సేవ, సామాజిక అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలి

దివంగత మహమ్మద్ సలీం కుమారుడైన మహమ్మద్ నయీమ్‌కు భారత జాతీయ కాంగ్రెస్ మైనారిటీ విభాగంలో కూకట్‌పల్లి నియోజకవర్గ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. అక్టోబర్ 9, 2026న జారీ చేసిన నియామక పత్రం ప్రకారం, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ ఇర్ఫాన్ ఆమోదంతో, మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మైనారిటీ ఛైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్ ఈ నియామకాన్ని ప్రకటించారు. నియామకం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు పత్రంలో పేర్కొన్నారు. మూసాపేటలోని జనతా నగర్‌కు చెందిన నయీమ్, కూకట్‌పల్లి నియోజకవర్గంలో మైనారిటీ కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం వంటి బాధ్యతలను చేపట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, రాజ్యాంగ విలువలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయనకు సూచించారు.

బండి రమేష్ నాయకత్వంలో క్రియాశీలకంగా పనిచేయాలి

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ మార్గదర్శకత్వంలో పనిచేస్తూ పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని నియామక పత్రంలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో పార్టీ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ, నయీమ్‌కు లభించిన కొత్త బాధ్యతలు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు మంచి అవకాశమని పేర్కొన్నారు. మైనారిటీల సమస్యలపై స్పందిస్తూ, వారి సంక్షేమం కోసం కృషి చేయడంతోపాటు యువతను సామాజిక, రాజకీయ కార్యకలాపాల్లో భాగస్వాములను చేయాలని ఆకాంక్షించారు. సేవాభావం, చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలని సూచించారు.

నయీమ్‌కు పలువురు నాయకుల అభినందనలు

నయీమ్ నియామకంపై కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ సమీ, యూత్ కాంగ్రెస్ నాయకుడు అవినాష్, మూసాపేట డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాజా, మహమ్మద్ గౌస్, మహమ్మద్ జుబేర్ తదితరులు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలతో నయీమ్ నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తారని, స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని నాయకులు, శ్రేయోభిలాషులు ఆశాభావం వ్యక్తం చేశారు. యువతను ప్రోత్సహిస్తూ, మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. నయీమ్ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు తన వంతు కృషి చేస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ మున్నా మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

భారత యువతకు స్ఫూర్తిప్రదాత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం

భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు........

కూకట్‌పల్లి, అక్టోబర్ 15 (నిలువుటద్దం ప్రతినిధి): భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి నేతృత్వంలో ఉదయం సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. నాగిరెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి, ముఖ్యంగా శాస్త్ర సాంకేతిక రంగానికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించి, తన కృషి, పట్టుదల, క్రమశిక్షణతో దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. విద్యార్థులు, యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. దేశ ప్రజలకు సేవ చేయడమే కాకుండా, యువతలో విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించి, దేశ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు కల్పించిన మహనీయుడు కలాం అని కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా నివాళులర్పించడం, సమాజానికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సూర్యనారాయణమూర్తి, నాగేశ్వరరావు, అబ్జల్ పాషా, బాబు, డేవిడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ యాదవ్, రాంబాబు, వెంకటేష్, నరేష్ కుమార్, మధు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఘనంగా నివాళులర్పించారు.

దేశానికే ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, నిలువుటద్దం ప్రతినిధి: దివంగత రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పటాన్చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. నిరుపేద కుటుంబం నుంచి దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published and owned by Y. Ramadevi on behalf of NAGAPUBLICATIONS and printed of Koushik Printers, Vidya Nagar, Hyderabad
Published.... 3/5, MIG Flats, KPHB, Hyderabad 500072, Editor Y. Nagaraju, Ph. No. 9059548848 RNI:APTEL/2001/14027